నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల

కుమ్రం భీం ఆసిఫాబాద్

ఆదివారం 1 అక్టోబర్ 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12

SUNDAY, OCTOBER 1, 2023







# కార్మిక క్షేత్రానికి యువ కెరటం



*నేడు మంచిర్యాల జిల్లాలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన*

- రూ.312.96 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- రూ.500 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి భూమిపూజ
- రూ.20 కోట్ల కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ మొదటి దశ పనులకు శంకుస్థాపన
- మందమర్రిలో భారీ రోడ్ షో, రామకృష్ణాపూర్‌లో బహిరంగ సభ



ఠాగూర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న విప్ సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని



మందమర్రిలో ఏర్పాటు చేసిన కేటీఆర్ ఫ్లెక్సీ

.. మధ్యపేజీలో



ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ స్థలాన్ని చదును చేస్తున్న ట్రాక్టర్

**తెలంగాణ యువకెరటం..** భావి తెలంగాణ రథసారధి.. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమల శాఖల మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) నేడు(ఆదివారం) మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో రూ.312.96 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. వీటితోపాటు రూ.500 కోట్ల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కూడా భూమిపూజ చేస్తారు. కాగా.. మందమర్రిలో భారీ రోడ్ షో, రామకృష్ణాపూర్‌లో ప్రగతి నివేదన పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా ఎంపీ వెంకటేశ్ నేతకానితో కలిసి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఏర్పాట్లను పరిశీలించారు. కేటీఆర్ రాక సందర్భంగా కార్మిక క్షేత్రం గులాబీమయంగా మారింది. రోడ్లు, వీధులు గులాబీ జెండాలతో రెపరెపలాడుతున్నాయి. భారీ ఎత్తున కేసీఆర్, కేటీఆర్, సుమన్ కటౌట్లను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే రోడ్ షోకు ఒక్కో వార్డుకు 500 చొప్పున, భారీ బహిరంగ సభకు 25 వేల మందిని తరలించాలని నాయకులు, కార్యకర్తలకు విప్ సుమన్ దిశానిర్దేశం చేశారు.

*- మంచిర్యాల, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



ఠాగూర్ స్టేడియంలో ముస్తాబవుతున్న సభా వేదిక

## బతుకమ్మ చీరలచ్చినయ్

**మంచిర్యాల జిల్లాకు చేరుకున్న సర్కారు కానుకలు**

.. మధ్యపేజీలో

- 25 రంగులు.. 600 డిజైన్ల చీరలు సరఫరా
- ఇప్పటికే 2.14 లక్షలు రాక.. మిగతావి రేపో.. మాపో..
- పాత కలెక్టరేట్‌లో భద్రం
- అక్టోబర్ 4 నుంచి పంపిణీ



బతుకమ్మ చీరలు

| అర్హుల సంఖ్య | ఇప్పటికే జిల్లాకు చేరినవి |
|---|---|
| 2,84,940 | 2,14,000 |

**తెలంగాణ సంస్కృతీ** సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు చీరలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ మేరకు మంచిర్యాల జిల్లాలో 2,84,940 మంది మహిళలుండగా, ఇప్పటికే 2.14 లక్షల చీరలు జిల్లాకు సరఫరా చేసింది. మిగతావి రేపో.. మాపో రానుండగా, అక్టోబర్ 4వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. ఆకర్షణీయమైన 25 రంగులు.. 600 డిజైన్లలో సర్కారు సారె అందనుండగా, మహిళాలోకం సంబురపడిపోతున్నది.

*- మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 30*

## మెరుగైన రవాణా కోసమే రహదారుల విస్తరణ

- అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్ఎస్‌కు పట్టంకట్టాలి
- ఎంపీ వెంకటేశ్ నేతకాని, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు
- మంచిర్యాలలో రూ. 35 కోట్లతో ఆరు వరుసల రహదారి పనులకు శంకుస్థాపన
- బైపాస్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

.. వివరాలు 8లో